అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 పేజీలు : 04

అనంతపురం జిల్లాకు నూతన కలెక్టర్ నియామకం

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు నూతన కలెక్టర్ ఓ ఆనంద్ ను ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జిల్లా కేంద్రానికి వచ్చాయి. కొత్త కలెక్టర్ రాక కోసం కలెక్టరేట్లో ఉద్యోగులు ప్రజలు ఎదురుచూస్తున్నట్లు వినపడుతుంది. వచ్చే కలెక్టర్ అయినా పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా పనిచేయాలని అనేకమంది సామాన్య ప్రజలు కోరుకుంటున్నారు. అనంతపురంకు నూతనంగా వస్తున్న కలెక్టర్ కేరళ రాష్ట్రంలో మలపురంలో జన్మించి ఆయన కేరళ యూనివర్సిటీలో బీటెక్ పట్టభద్రుడు అయ్యారు. అలాగే 2016 ఐఏఎస్ మ్యాచ్కి చెందిన ఆనంద్ కేవలం 24 సంవత్సరాల లోనే ఐఏఎస్ అయ్యారు. యూపీ ఎస్ సి పరీక్షలలో ఆల్ ఇండియా 33 వ ర్యాంకు సాధించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్ బాపట్ల జిల్లాకు బదిలీ అయ్యారు.

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ గా ఏ.శ్యాంప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ గా ఏ.శ్యాంప్రసాద్ నియమితులయ్యారు. ఈయన 2024లో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ప్రస్తుతం సాధారణ బదిలీల్లో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్గా పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. ఈయన 2016 బ్యాచ్కు చెందిన ఐఏఎస్ అధికారి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లా కలెక్టర్ గా బదిలీపై వచ్చిన టీ.ఎస్.చేతన్ 15 నెలలపాటు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్గా పనిచేశారు.

పట్టు రంగంలో దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానం

- ఎమ్మెల్యే రాజు, ఎంపీలు పార్థసారథి,సెంట్రల్ సిల్క్ బోర్డు మెంబర్ అంబిక, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,
- రాష్ట్రస్థాయి పట్టు రైతుల సదస్సు.... దేశంలో సిల్క్ అభివృద్ధి చెందింది..

ఉత్తమ పట్టు రైతులకు బహుమతులను అందజేస్తున్న ఎంపీ లు పార్థసారథి, అంబిక లక్ష్మీనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

సదస్సుకు హాజరైన పట్టు పరిశ్రమ రైతులు

మడకశిర టౌన్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

పట్టు పరిశ్రమ రంగంలో దేశంలోనే మన ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉన్నామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎంపీలు పార్థసారధి,అంబికా లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో రాష్ట్రస్థాయి నా పట్టు నా అభిమానం కార్యక్రమన్ని నిర్వహించారు. రాష్ట్రస్థాయి నా పట్టు నా అభిమానం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీలు పార్థసారథి,అంబికా లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ :కేంద్ర పట్టు పరిశ్రమ శాఖ,రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి రైతులు, శాస్త్రవేత్తలు విచ్చేశారు. జపాన్, చైనా, దక్షిణ కొరియా నుండి అధికంగా సిల్క్ ను దిగుమతి చేసుకునేవారమని ప్రస్తుతం దేశంలో పట్టు పెంపకం అధికం కావడంతో 50 శాతం దిగుమతిని తగ్గించామన్నారు. బై వోల్టిన్ రకం పట్టు పెంపకంలో ముందు ఉన్నామన్నారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ: శాస్త్రవేత్తలు పరిశోధనల్లో కనుగొన్నవి రైతు పొలాల్లో కనిపించాలన్నారు. గత ప్రభుత్వం పట్టు పరిశ్రమ శాఖను నిర్లక్ష్యం చేసిందన్నారు. పట్టు పరిశ్రమ శాఖపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పట్టు పరిశ్రమ రైతులను కలిపి సమస్యలను తెలియజేశామన్నారు. తాను సైతం అసెంబ్లీలో పట్టు పరిశ్రమ సమస్యలపై మాట్లాడానన్నారు. ఇప్పుడు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో కూడా పట్టు రైతుల సమస్యలపై మాట్లాడుతానని అన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బంది ఉన్న పట్టు రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ : పట్టు పరిశ్రమ మడకశిర కు పుట్టినిల్లు అని పేర్కొన్నారు. మిల్క్,సిల్క్ వల్ల రైతులు తమ ఆదాయ మార్గాలను పెంచుకోవచ్చని అన్నారు. అధికారులు పట్టు రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి ఉంచి సమస్యలను పరిష్కరించాలని అని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాలప్పుడు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. ఎంపీలు పార్థసారథి,అంబికా లక్ష్మీనారాయణ లతో పాటు నేను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలిసి పట్టు రైతుల సమస్యలను సీఎంకు వివరిస్తామన్నారు.సెంట్రల్ సిల్క్ బోర్డ్ డైరెక్టర్ నారేష్ బాబు మాట్లాడుతూ : కేంద్రం నుండి గత సంవత్సరం 36 కోట్లు మంజూరు చేసాం ఇప్పుడు కూడా 30 కోట్లకు ప్రతిపాదన పంపించామని అన్నారు. పట్టు పరిశ్రమ ను నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. కేంద్రం పట్టు పరిశ్రమకు 750 కోట్లు బడ్జెట్లో నిధులు పెట్టాలని ప్రతిపాదన పంపామన్నారు. అడుగంటి పోతున్న పట్టు పరిశ్రమ శాఖను ఆధునిక టెక్నాలజీ ను రైతులకు చేర్చి పట్టు రైతుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. బైవోల్టిన్ రకం రైతులకు లాభదాయకమైన పంట అని అన్నారు. రాష్ట్రంలో ఆరు జిల్లాల్లో నా పట్టు నా అభిమానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిరికల్చర్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ: రాష్ట్రస్థాయి సదస్సు వల్ల యాంత్రికరణ పద్ధతులలో రైతులకు తెలియజేసి అధిక పట్టు ఉత్పత్తిని సాధించేందుకు రైతులకు దోహదపడుతుందన్నారు. పట్టు రైతుల సమస్యలైన ఇన్సెంటివ్ షెడ్లు నిర్మాణం పెంపకంపై కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. 16 వేల మంది రైతులకు రాష్ట్రవ్యాప్తంగా 89 కోట్లు పట్టు పరిశ్రమ షెడ్లు నిర్మాణానికి మంజూరు అయినట్లు తెలిపారు. నేత్రికలకు నాలుగు కోట్లు మంజూరైనట్లు తెలిపారు. పట్టు పరిశ్రమ శాఖ అడిషనల్ డైరెక్టర్ అరుణ్ కుమారి మాట్లాడుతూ: పట్టు పరిశ్రమ శకటానికి రాష్ట్రంలోనే మొదటి బహుమతి వచ్చిందని ఈ ప్రాంతం పట్టు రైతులు అధికంగా ఉండడం వల్లనే రాష్ట్రస్థాయి సదస్సు ఇక్కడ పెట్టగలిగామన్నారు. కుప్పం, పలమనేరు, మడకశిర తదితర ప్రాంతాలు పట్టుకు పుట్టినిల్లు అన్నారు . చిన్న,సన్నకార రైతులు పట్టుపై ఆధారపడి ఉన్నారని ఆమె తెలిపారు. పాలకులు రైతులకు ఇచ్చే ఇన్సెంటివ్ గత ఆరు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని పట్టు పరిశ్రమ రైతులు దీంతో తీవ్రంగా నష్టపోతున్నారని పట్టు రైతులకు ఇన్సెంటివ్ వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30 మంది ఉత్తమ పట్టు రైతులకు సత్కరించారు. పట్టు పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పలు స్టాళ్లు రైతులను ఆకట్టుకున్నాయి. పట్టు చీరలు, పట్టు స్వెటర్లు, పట్టుకోట్లు వివిధ రాష్ట్రాల్లో పండే తయారుచేసే పట్టు వస్తువులను ప్రదర్శనలో ఉంచారు.ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖ శాస్త్రవేత్తలు, పట్టు పరిశ్రమ శాఖ అధికారులు, మడకశిర పట్టు పరిశ్రమ శాఖ ఏడి, హనుమంత రాయప్ప నాయక్, స్థానిక నాయకులు శ్రీనివాస్ మూర్తి, చైర్మన్ గురుమూర్తి, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, ఒక్కలిగా చైర్మన్ లక్ష్మీనారాయణ, సింగల్ విండో అధ్యక్షులు,డైరెక్టర్లు, పట్టు పరిశ్రమ రైతులు పాల్గొన్నారు,

సూపర్‌సిక్స్ గ్రాండ్ సక్సెస్

- ప్రజలు స్వచ్ఛందంగా వచ్చారు
- వైసిపి ఫేక్ ప్రచారాన్ని నమ్మవద్దు
- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నేతలు

అనంతపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన సూపర్‌సిక్స్-సూపర్‌హిట్ విజయోత్సవ సభ గ్రాండ్ సక్సెస్ అయిందని సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చారని బహిరంగ సభపై వైసిపి నేతల ఫేక్ ప్రచారాన్ని నమ్మవద్దని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు వెల్లడించారు. గురువారం అనంతపురంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బహిరంగ సభకు 3 లక్షల మంది స్వచ్ఛందంగా తరలి వచ్చారని, కూటమి ప్రభుత్వంపై ఉన్న అభిమానంతోనే ఈ సభకు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలి వచ్చారని ఆయన వెల్లడించారు. గతంలో వైసిపి ప్రభుత్వంలో సభలకు జనాన్ని బలవంతంగా తీసుకొచ్చేవారని, గేట్లు వేసుకుని మీటింగ్‌లు నిర్వహించేవారని ఆయన ఆరోపించారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, 2029లో మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చేందుకు మంచి పరిపాలన వచ్చేందుకు కృషి చేస్తున్నారని ఆయన వెల్లడించారు. సభ విజయవంతానికి టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలు, నాయకులు ఎంతో కృషి చేశారని, ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు ఎంతో కష్టపడ్డారని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ కడపలో నిర్వహించిన మహానాడు సభను నిర్వహించిన తర్వాత అతి పెద్ద సభను కూటమి నేతల ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిందని, సభకు ప్రజలు నీరాజనాలు పలికారని, పెద్ద ఎత్తున జనం తరలివచ్చారని ఆయన వెల్లడించారు. రాయలసీమ అభివృద్ధిలో భాగంగా టిడిపి పని చేస్తోందని, హంద్రీనీవా కింద 3,500 క్యూసెక్కులతో నీటిని తీసుకొస్తున్న ఘనత టిడిపి ప్రభుత్వానిదే అన్నారు. ఎండలు మండుతున్నా అనంతపురం సభకు జనం స్వచ్ఛందంగా తరలి వచ్చారని ఆయన వివరించారు. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ సమస్య విషయంలో విలేకర్లు ప్రశ్నించగా వైసిపి ప్రభుత్వం తగిన రీతిలో అప్పట్లో కేంద్రానికి ఆర్డిటి గురించి తెలియజేయకపోవడం వల్లే సమస్య ఉత్పన్నమైందన్నారు. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ విషయంలో సీఎం చంద్రబాబునాయుడు లేఖ రాశారని, తాము కూడా కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిశామని త్వరలో సమస్య పరిష్కారం అవుతుందని ఆయన తెలిపారు. సాంకేతిక కార్యక్రమాల వల్లే ఆలస్యమవుతోందని, ఐబిఏ రిపోర్టు రాకపోవడం వల్లే ఇంత వరకు కేంద్రం నిర్ణయం తీసుకోలేదని తమకు సమాచారం అని ఆయన వెల్లడించారు. జిల్లా ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి ప్రసాద్, పల్లె సింధూరరెడ్డి విలేకర్ల సమావేశంలో పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, బికె.పార్థసారథి, మాజీ మంత్రి బుచ్చయ్య చౌదరి, బిజెపి రాష్ట్ర నాయకులు విష్ణుకుమార్‌రాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర్, ఈశ్వర్, ఏడిసిసి బ్యాంకు అధ్యక్షులు ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి జిల్లా నాయకులు నరసనాయుడు, మాజీ మేయర్ స్వరూప తదితర బిజెపి నాయకులు, టిడిపి జిల్లా నాయకులు శ్రీ ధర్‌చౌదరి, వెంకటరాముడు, రాయల్‌మురళీ, అడ్వకేట్ ఆదెన్న తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ గా టీ.ఎస్. చేతన్ ప్రత్యేక మార్క్

కేంద్ర మంత్రి పీఎస్ గోయల్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సాయి

శ్రీ సత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారంలో కలెక్టర్ టీఎస్ చేతన్ తనదైన మార్కును వేసుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరుణంలో సత్యసాయి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఈయన జిల్లాను అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలన్న తలంపుతో అధికార యంత్రాంగాన్ని సమన్వయపరుస్తూ జిల్లా అభివృద్ధి సంక్షేమంలో తనదైన పాత్ర పోషించారు. జిల్లా అభివృద్ధికి తాను అహర్నిశలు శ్రమించడమే కాకుండా అధికారులను సైతం పరుగులు పెట్టించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని పదేపదే అధికారులను వక్కానిస్తూ అవినీతి అక్రమాలకు తావులేకుండా , ప్రజా ప్రతినిధుల ఒత్తిడులకు ఏమాత్రం తలొగ్గకుండా పరిపాలన వ్యవహారాలను చక్కదిద్దుతూ వచ్చారు. కొన్ని సందర్భాల్లో ఈయన ముక్కు సూటి వ్యవహార శైలి పట్ల కొందరు నేతలు ఆగ్రహించి బదిలీ చేయించే ప్రయత్నాలు సాగించి విఫలమయ్యారు. ఈయన అవినీతి అక్రమాలకు పాల్పడే అధికారుల పై కన్నెర్ర చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపుతూ వచ్చారు. ఈయన " ఒక జిల్లా ఒక ఉత్పత్తి" (వన్ డిస్ట్రిక్ వన్ ప్రొడక్ట్) 2024 కుగాను కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాల చేతుల మీదుగా జూలైలో రాష్ట్ర చేనేత , జౌళి శాఖ మంత్రి సవితమ్మ తో కలిసి సంయుక్తంగా ఈ ఏడాది జులై 13న అవార్డు అందుకున్నారు. అలాగే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్రంలోనే ఉత్తమ సేవలు అందించినందుకు గాను జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతులమీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. శ్రీ సత్యసాయి జిల్లా నూతనంగా ఆవిర్భవించిన తరుణంలో ఈయన జాయింట్ కలెక్టర్ గా ఇక్కడే పని చేశారు. ఆ అనుభవంతో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే అన్ని విధాల పట్టు సాధించారు. జిల్లా కలెక్టర్ కు తోడుగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సహితం అన్ని విధాలుగా చేదోడు వాదోడుగా నిలవడంతో ఈ ఐఏఎస్ అధికారులు ఇరువురు ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేకతను చాటుకున్నారు.

జిల్లా ఎమ్మెల్యేలు దోపిడి చేయడానికి బ్లూ ప్రింట్ వేసుకున్నారు

- బిటిపి, పేరూరు, ఇతర ప్రాజెక్టులపై నిర్దిష్ట హామీని సీఎం చంద్రబాబుతో చెప్పించుకోలేక పోయారు.
- ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ విషయంలో ఒక్క నేత కూడా వేదికపై మాట్లాడలేదు
- ఆర్డిటి విషయంలో సీఎం చంద్రబాబుద్వారా హామీ ఇప్పించలేక పోయారు
- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా అభివృద్ధికి బ్లూప్రింట్ ఉందని సీఎం చంద్రబాబునాయుడు చెబుతున్నాడు కానీ వారి పార్టీ ఎమ్మెల్యేలు దోపిడి చేయడానికే బ్లూ ప్రింట్ వేసుకున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. మంత్రి సవితమ్మ వైఎస్.జగన్‌ను విమర్శించడం మాని పెనుకొండలో మెడికల్ కళాశాల పనులను ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబును ఎందుకు అడగలేదని ఆయన ధ్వజమెత్తారు. గురువారం అనంతపురం వైసిపి కార్యాలయంఓల జరిగిన విలేకుర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సూపర్‌సిక్స్-సూపర్‌హిట్ సభలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు, ఇతర నాయకులు తీరుపై ఆయన తీవ్రంగా ఖండించారు. సూపర్‌సిక్స్ విజయోత్సవ సభకు జిల్లా కలెక్టర్ ఏర్పాట్లు చేయడాన్ని కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. పార్టీ పరంగా సభ జరిగితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా కలెక్టర్లు, అధికారులంతా వారం రోజుల నుంచి కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి రాజకీయ పార్టీ సభకు జన సమీకరణ చేశారని ఆయన విమర్శించారు. ఐఏఎస్‌లు స్వతంత్ర్యంగా వ్యవహరించాలి కానీ అయ్యా..ఎస్‌లుగా మారిపోయారని ఆయన విమర్శించారు. హంద్రీనీవా, గాలేరు నగరికి పునాదులు వేసి, గంప మట్టి కూడా తీయని చరిత్ర టిడిపి అధినేత చంద్రబాబునాయుడుదని, హంద్రీనీవాను 40 టీఎంసీల నుంచి 5 టీఎంసీలకు కుదించి రాయలసీమకు ద్రోహం చేశారన్నారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే హంద్రీనీవాను 40 టీఎంసీలుగా మార్చి 90 శాతం పనులు పూర్తి చేశారని, ఇప్పుడేమో చంద్రబాబు తాము ఏదో చేసినట్లు గొప్పలు చెబుతున్నారని, రాయలసీమను రతనాల సీమగా చేస్తానంటు కథలు చెబుతున్నారని ఆయన విమర్శించారు. 1995-2004 మధ్య చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు హంద్రీనీవా, గాలేరు పూర్తి చేసి ఉంటే ఈ రోజు నికర జలాలు వచ్చే వని ఆయన గుర్తు చేశారు. అనంతపురం జిల్లాకు 2012 నుంచి హంద్రీనీవా ద్వారా కృష్ణ జలాలు వస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులను దూడు బవసన్నలుగా చేసి చంద్రబాబు ఆడిస్తున్నారపాయన విమర్శించారు. ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారని ప్రధాని మోదీ సీఎం చంద్రబాబును పొగడటానికే వారు పరిమితం అయ్యారని, మన జిల్లాకు ఇవి కావాలని ఎందుకు అడగలేదని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. బిటిపి, పేరూరు, మడకశిర బ్రాంచ్ కెనాల్‌పై నిర్దిష్ట హామీని ఎందుకు తీసుకోలేక పోయారు..? ఆరు నెలల్లో కుప్పానికి నీరు తీసుకెళ్లామని చెబుతున్నారు, అదే తరహాలో ఈ ప్రాజెక్టును ఆరు నెలల్లోనో సంవత్సరమో రెండేళ్లకో పూర్తి చేస్తామని అనంతపురం సభలో సీఎం చంద్రబాబునాయుడుతో ఎందుకు చెప్పించుకోలేక పోయారని ఆయన జిల్లా ఎమ్మెల్యేలను, మంత్రులను ప్రశ్నించారు. చంద్రబాబును అడిగితే మీ సంపాదనకు అడ్డు వస్తారని భయపడ్డారా అని ఆయన ప్రశ్నించారు. అనంతపురం జిల్లాలోని ఎమ్మెల్యేలు కొందరు మమ్మల్ని ప్రశ్నిస్తే రైల్వే ట్రాక్‌పై పడుకోబెడతామన్నారు, మా అనుమతి లేనిదే నియోజకవర్గాల్లోకి రాకూడదని శాసిస్తున్నారు. ఐపిఎస్, గ్రూప్-1 అధికారులను దూషిస్తున్నారు, అయినా వాళ్లను పల్లెలత్తి మాట ఎందుకు అనలేదని సీఎం చంద్రబాబును ఆయన ప్రశ్నించారు. రాబోయే మూడేళ్ల పాలన అయినా సక్రమంగా అమలు చేయాలని, ఇచ్చిన హామీలు అమలు చేయాలని, రెడ్ బుక్ అనే వెర్రి వేశాలు మానుకుని అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్డిటి సంస్థ 50 ఏళ్లుగా నిస్వార్థంగా సేవలు చేస్తోందని, ఆ సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ విషయంలో ఒక్క ప్రజా ప్రతినిధి కూడా వేదికపై మాట్లాడలేదని, చంద్రబాబునాయుడుతో పేద ప్రజలకు హామీని ఇప్పించలేకపోయారని ఆయన ధ్వజమెత్తారు.

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి ఉంటే చప్పట్లు కొట్టాలని చంద్రబాబు ఎందుకు పలుసార్లు అడుక్కున్నారు? జగన్ ది కాదు విష కౌగిలి చంద్రబాబు విష కౌగిలిలో ఎన్టీఆర్ బలయ్యారు.

సూపర్ వైజర్ పోస్టులకు తీవ్ర పోటీ...!

- రెండు పోస్టులకు 21 దరఖాస్తులు
- అందులో ఏడు దరఖాస్తులు తిరస్కరణ
- నేడు జరగాల్సిన ఇంటర్వ్యూలు వాయిదా
- పైరవీలకు తెరలేపిన కొందరు అభ్యర్థులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

రెండు సూపర్వైజర్ పోస్టులకు 21 దరఖాస్తులు వచ్చాయి. దీనిని బట్టి చూస్తే ఆ పోస్టులకు ఎంత తీవ్రత పోటీ ఉంది అన్నది అర్థమవుతుంది. దరఖాస్తుల పరిశీలనలో వయసు తక్కువగా ఉండటం, ఎస్జీటీలు ఉండడంతో ఏడు దరఖాస్తులను తిరస్కరించారు. మిగిలిన అభ్యర్థులకు శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వయోజన విద్యాశాఖలో సూపర్వైజర్ పోస్టులు కదిరి డివిజన్ ఒకటి, పెనుకొండ డివిజన్‌లో ఒకటి, మొత్తం రెండు పోస్టులు భర్తీకి ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆరో తేదీ వరకు దరఖాస్తులకు గడువు ఇవ్వడంతో మొత్తం 21 దరఖాస్తులు వచ్చాయి.

ఏడు దరఖాస్తులు తిరస్కరణ :

రెండు వయోజన విద్యాశాఖ సూపర్వైజర్ పోస్టులకు 21 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తులను గురువారము జిల్లా కార్యాలయంలో డీడీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఇందులో 45 సంవత్సరాలు కంటే ఎక్కువ వయసు ఉన్నవారు, ఎస్జీటీలు ఉండడంతో ఏడు దరఖాస్తులను తిరస్కరించారు.

నేడు జరగాల్సిన ఇంటర్వ్యూలు వాయిదా :

రెండు సూపర్వైజర్ పోస్టులు భర్తీకి 21 దరఖాస్తులు రావడంతో అందులో 14 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఎంపిక చేశారు. ఎంపికైన అభ్యర్థులకు శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించాలని నిర్ణయించారు. అయితే పలు కారణాల వల్ల ఈ ఇంటర్వ్యూలను వాయిదా వేసినట్లు డిడి వెంకటేశ్వర్లు తెలిపారు.

పైరవీలకు తెరలేపిన కొందరు అభ్యర్థులు :

రెండు సూపర్వైజర్ పోస్టులకు 21 దరఖాస్తులు వచ్చాయి. అందులో ఏడో దరఖాస్తులను తిరస్కరించారు. అయితే మిగిలిన అభ్యర్థులలో కొందరు ఆ పోస్టులను దక్కించుకోవడానికి ఆ ఒకరు ఆ డీడీ కి , జేసి కి ఆఫర్లు ఇచ్చారని తెలిసింది. అయితే అధికారులు ఆ ఆఫర్లను తిప్పి కొట్టారని తెలిసింది. దీంతో రాష్ట్ర కార్యాలయంలో పనిచేస్తున్న ఉన్నతాధికారుల ద్వారా కూడా జిల్లా అధికారులపై ఒత్తిడి చేయిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా ప్రజా ప్రజా ప్రతినిధుల ద్వారా కూడా ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అర్హులకు న్యాయం జరుగుతుందా..? లేదా..? అని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

అనంతపురంలో కూటమి పార్టీలు కలిసి ఆర్భాటంగా సూపర్ సిక్స్ - సూపర్ హిట్ పేరుతో అనంతపురంలో సభ నిర్వహించారని ,ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ సహా 143 హామీలు ఇచ్చారని,15 నెలల్లో సూపర్ సిక్స్ హామీలు అమలు చేశామని నిన్న సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదం అని అనంతపురం వైసీపీ జిల్లా అధ్యక్షులు, సీనియర్ నేత అనంత వెంకట్రామిరెడ్డి ధ్వజమెత్తారు. నిజంగా కూటమి ప్రభుత్వం పథకాలన్నీ అమలు చేసి ఉంటే తప్పట్లు కొట్టండి అంటూ అనంతపురం సభలో సీఎం పలుసార్లు అడుక్కోవడం ఎందుకు? అన్ని సీఎం చెబుతాడని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అనంతపురం సభలో చెప్పాడని అంతమాత్రానికి స్పెషల్ ఫ్లైట్లో ఇక్కడికి ఎందుకు వచ్చాడని ? అనంతపురం సభలో సీఎంకు బయలు చేయడానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ వచ్చారని అనంత వెంకట్రామిరెడ

రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత మాణిక్యం మహమ్మద్ ఇషాక్ కి ఘన సత్కారం

అవార్డు గ్రహీత మాణిక్యం మహమ్మద్ ఇషాక్ ను సత్కరిస్తున్న ఉపాధ్యాయ బృందం

కొత్తచెరువు సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది పేద విద్యార్థులను తీర్చిదిద్ది ప్రయోజకులు చేయడంలోనే ఎంతో సంతోషం ఉంటుందని అవార్డు గ్రహీత మాణిక్యం మహమ్మద్ ఇషాక్ అన్నారు ఈనెల 5వ తేదీన విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి గురుపూజోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు కొత్తచెరువు మండలం బండ్లపల్లి హై స్కూల్ నందు అవార్డు గ్రహీత ఇషాక్ కి గురువారం హెచ్ఎం నంజుండప్ప ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలుగు ఉపాధ్యాయుడి గా పనిచేస్తూ తమ విధి నిర్వహణలో ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులు గా తీర్చిదిద్దడంలోను, కవి గా మాతృభాషా అభ్యున్నతి కి ఆయన ఎంతో కృషి చేశారన్నారు ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన ఆయనను పలువురు ఉపాధ్యాయులు ప్రశంసించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి దుశలవాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సోమశేఖర్ నాయుడు జిల్లా అవార్డు గ్రహీత అమరా చంద్రబాబు లోచర్ల హెచ్ఎం కడియాల మల్లికార్జున సర్పంచ్ గ్రూప్ కమిటీ చైర్మన్ నాగలక్ష్మి ఉపాధ్యాయులు శ్రీనివాసులు మల్లికార్జున శాంతి భాస్కర చంద్ర పాల్గొన్నారు

ఘనంగా ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న వైసిపి నాయకులు

మడకశిర టౌన్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

రాజంపేట పార్లమెంటు సభ్యులు, మిథున్ రెడ్డి జన్మదిననాన్ని గురువారం మడకశిర పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అన్నదానం నిర్వహించారు. తమ అభిమాన నేత నిండు నూరేళ్ల ఆయుఆరోగ్యంతో ఉండాలని రాబోవు కాలంలో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి గుడుబండ మండల కన్వీనర్ డిఎల్,ఎంజార్ గౌడ్, సీనియర్ న్యాయవాది అశ్వత్ నారాయణ, మంజునాథ్,వైసీ బాల్ రెడ్డి,నాగభూషణ్ రెడ్డి,మెళవాయి సర్పంచ్ రంగనాథ్,మణూరు సర్పంచ్ తిమ్మారెడ్డి , శేషాద్రి,టిడి,పల్లి, రంగనాథ్, గుండుమల నగేష్, ధను తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ఆవులెన్న ప్రాథమిక పాఠశాల బెలుగుప్ప మండలం నందు ఇటీవల సెప్టెంబర్ ఐదు తేదీన జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం రోజు జిల్లా కేంద్రంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమము జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. బెలుగుప్ప మండలము నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా యు.శ్రీనివాసులు, వరద అర్జున్‌లు ఎన్నికవడం జరిగింది. దానిని పురస్కరించుకొని నేడు (గురువారం) ఆవులన్న ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్ రాజు, బ్రాహ్మణపల్లి తాండ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణప్ప, సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ టి.తిప్పేస్వామి దుద్దెకుంట కుంట, సీర్పి, ఎర్రగుడి హెడ్మాస్టర్లు సురేష్ కుమార్, సుబ్బారెడ్డి, సూర్యనారాయణ, కొత్తపల్లి సురేష్, ఉపాధ్యాయులు లక్ష్మన్న, డి.వెంకటేశులు తిప్పే స్వామి తదితరులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. సన్మాన గ్రహీతలు యు.శ్రీనివాసులు, వి.అర్జున్‌లపై మరింత బాధ్యత పెరిగి, మరిన్ని సేవలను అందిస్తారని ఆకాంక్షించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

కనగానపల్లి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయం నందు గురువారం ఈనెల 5 తేదీన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న తూముచెర్ల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కురుబ లక్ష్మీపతి మరియు పుల్లయ్యకుంట తాండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెస్త రాంగోపాల్ లను ఎం.ఈ.ఓ 1 కే. అరుణమ్మ, ఎం.ఈ.ఓ 2 కే.టి శ్రీదేవి ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మోస్తారు వర్షాలు ఉరకలేస్తున్న వాగులు

డి.హిరెహాళ్ సెప్టెంబరు 11 ప్రభాతవార్త

మోస్తారు వర్షాలు కురవడంతో వంకలు వాగులు వరద నీటితో ఉధృతంగా పారి కుంటలు, చెక్ డ్యామ్ లు, చిన్న చెరువులు నిండాయి. గురువారం డి. హిరెహాళ్ మండలంలో వరద నీరు ఉధృతంగా ఉరకలేయడంతో ఎక్కడపడితే అక్కడ వర్షం నీరు నిలువ ఉండడంతో రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షం బుధవారం రాత్రి నుండి గురువారం వేకువ జామ వరకు కురవడంతో వరద నీరు వంకలు, వాగుల ద్వారా చెరువులు, కుంటలు, డ్యామ్ లకు చేరాయి. ఈ వర్షంతో బోరు బావుల్లో భూగర్భ జలాల ఇబ్బందులు తొలిగాయని మరో రెండు మూడేళ్లు భూగర్భ జలాల సమస్య ఉత్పన్నం కాదని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ఖరీఫ్ లో తరచూ విస్తారంగా కురుస్తున్న వర్షాలతో వేరుశనగ, కంది, ఆముదం, సజ్జలు లాంటి పంటలు చేతికి అందుతాయని రబీ పంటలు కూడా చేతికందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రీ సర్వేలో రెవెన్యూ అధికారుల చేతివాటం

- కాసుల వర్షం కురిపిస్తున్న రీ సర్వే మిగులు భూములు
- ప్రభుత్వ భూమిని అప్పనంగా దారాదత్తం చేసి డబ్బులు దండుకున్న వైనం

తాడిమర్రి సెప్టెంబర్ 11 (ప్రభాత వార్త

గత ప్రభుత్వంలో నిర్వహించిన భూ సర్వే కొందరు రెవెన్యూ అధికారులకు వరంగా మారింది. భూముల క్రమబద్ధీకరణ పేరుతో నిర్వహించిన రీసర్వేలో ప్రభుత్వ భూములను అక్రమంగా రికార్డుల్లో ఎక్కించుకున్న వారిని రికార్డుల్లో నుంచి తొలగించి ఆ భూములను మిగులు భూములుగా ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలో మండల పరిధిలోని ఎం. అగ్రహారం రెవెన్యూ పొలంలోని 571 సర్వే నంబర్ లో పిన్నదరి గ్రామానికి చెందిన ధర్మవరం నబి రసూల్ సన్/ఆఫ్ హుస్సేన్ పీరా పేరుతో 5.1600 భూమి రికార్డుల్లో ఉండేది. గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో నబి రసూల్ అనేవ్యక్తి ప్రభుత్వ భూమిని అక్రమంగా రికార్డుల్లో ఎక్కించుకున్నట్లు అధికారులు గుర్తించి తొలగించారు. ఇక్కడి వరకు జరిగిన తతంగం అంతా బాగానే ఉంది. కానీ 5 ఎకరాల పైచిలుకు ఉన్న మిగులు భూమిని కొందరు రెవెన్యూ అధికారులు చుట్టుపక్కల ఉన్న సర్వే నంబర్ల రైతులతో అవగాహన కుదుర్చుకొని బేరసారాలు ఆడి 3 ఎకరాల పైచిలుకు భూమిని ఆప్పనంగా దారా దత్తం చేసి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని సమాచారం. చివరకు 5 ఎకరాల పైచిలుకు ఉండాల్సిన మిగులు భూమిని 1.84, సెంట్లు పరిమితం చేశారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ఈ తథంగంపై జిల్లా, మరియు డివిజన్ రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమాలకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు చేపట్టి ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ వ్యవహారం మండల సర్వేయర్ కు మండల రెవెన్యూ ఆఫీసర్ కి తెలిసి జరిగిందా? తెలియక జరిగిందా? అని కొంతమంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

లేపాక్షి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

లోహిత్‌కుమార్

అనంతపురంలోని ఆర్డీటి స్టేడియంలో ఈనెల 9వ తేదీన జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి "రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్" ఛాంపియన్ షిప్ పోటీలకు లేపాక్షి మండలం కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న లోహిత్ కుమార్ ఎంపికయ్యాడని ప్రధానోపాధ్యాయులు శేషగిరిబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్ తెలియ చేశారు. ఈనెల 26,27,28 తేదీల్లో విశాఖపట్టణంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో లోహిత్‌కుమార్ ఉమ్మడి అనంతపురం జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తాడు. అక్కడ కూడా బాగా రాణించి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు. లోహిత్‌కుమార్ ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు శేషగిరిబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్, ఉపాధ్యాయులు శిరీషదేవి, హితేంద్ర, శ్రీనివాసరావు, విద్యార్థినీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

మిషన్ శక్తితోనే మహిళా భద్రత

బాలికల హక్కులు,చట్టాల పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

కొత్తచెరువు సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ప్రస్తుతం మారుతున్న పరిస్థితులు ఆ నుకూలం గా మిషన్ శక్తి తోనే మహిళలకు పూర్తి భద్రత కల్పించబడుతుందని పుట్టపర్తి ప్రాజెక్ట్ సిడిపిఓ జయంతి పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని చిన్నరాజుపల్లి హై స్కూల్ నందు విద్యార్థినిల కు (బాలిక లు) మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య, బేటి పడావోబేటి బచావో, సంకల్ప్ స్పెషల్ అవేర్నెస్ ప్రోగ్రాం పై విద్యార్థులకు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎ. రజిత అవగాహన కల్పించారు ఈ సందర్భంగా బాలికలకు చదువుతోనే మహిళలకు ఎంతో భద్రత లభిస్తుంది వోక్స్ చైల్డ్ లేబర్ బాలల హక్కులు మొదలగు చట్టాలు పై అవగాహన కల్పించారు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ లపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం శేషగిరిరావు, అంగన్వాడి కార్యకర్తలు సుశీల లీలావతి నిర్మల పాల్గొన్నారు

గుండెపోటుతో...పంచాయితీ కార్మికుడు మృతి

గోరంట్ల, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న మండల కన్వీనర్

గోరంట్ల మేజర్ పంచాయతీలో కార్మికునిగా పనిచేసే గోపాల్ గురువారం గుండె పోటుకు గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్‌లు పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గోపాల్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు ఆ కుటుంబానికి టిడిపి నేత నిమ్మల శ్రీధర్ ఆర్థిక సాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో హేమసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు

కుంటిమద్ది పాఠశాల విద్యార్థులు

సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన కుంటిమద్ది ఉన్నత పాఠశాల విద్యార్థులు

రామగిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని కుంటిమద్ది ఉన్నత పాఠశాల ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం అనంతపద్మనాబులు, పిడి చిట్రా ఓబుళేశులు పేర్కొన్నారు. మంగళవారం అనంతపురంలోని ఆర్డిటి స్టేడియంలో జిల్లా సాఫ్ట్ బాల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ ఎంపిక నిర్వహించారు. ఇందులో కుంటిమద్ది ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మోక్షిత, తులసీలు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 26 నుంచి విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో వీరు పాల్గొన్నారని వారు తెలిపారు. వీరి ఎంపికపట్ల స్కూల్ కమిటీ శాశ్వత సభ్యులు కుంటిమద్ది రంగయ్య, కమిటీ చైర్మన్ జగన్నాథం, ఉపాధ్యాయులు బాలకృష్ణారెడ్డి, చెన్నకేశవులు, కొండప్ప తదితరులు అభినందించారు.

సమాచార శాఖ ఏడిగా సి.హెచ్. పురుషోత్తం

పుట్టపర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులుగా సిహెచ్.పురుషోత్తం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నంద్యాల జిల్లా డీపీఆర్వోగా పని చేస్తూ సహాయ సంచాలకులుగా జిల్లాకు వచ్చారు. ఏడి గా బాధ్యతలను స్వీకరించిన సిహెచ్ పురుషోత్తం కు సమాచారశాఖ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పాత్రికేయుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు. అంతకు ముందుగా డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతిపై నెల్లూరు జిల్లాకు బదిలీ అయి వెళ్తున్న పి.వేణుగోపాల్ రెడ్డి ని సమాచార శాఖ సిబ్బంది ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఏఈఐఈ ఎం.రామాంజనేయులు, డివిజనల్ పిఆర్వో డి మస్తాన్ సాహెబ్, సమాచార శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో

హెచ్ఐవి ఎయిడ్స్‌పై ఐ.ఈ.సి. క్యాంపెయిన్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

అనంతపురం ఎన్.ఆర్.ఐ కాలేజ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ,చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో అనంతపురం ఎన్.ఆర్.ఐ కాలేజ్ స్టూడెంట్స్ ను ఉద్దేశించి. ఇంటెన్సిఫైడ్ ఐ.ఈ.సి. క్యాంపెన్ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై, సుఖవ్యాధులు, క్షయ వ్యాధి, డ్రగ్స్, మాదకద్రవ్యాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమములో భాగముగా డీ.ఆర్.పి రమేష్ యాదవ్ సార్ మాటాడుతు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, చెడు వ్యసనాలు డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల అలవాటుకు నో చెప్పండి. అలానే కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏ.ఆర్.టి మందులు, ఏపీశాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలానే హెచ్.ఐ.వి/ఎయిడ్స్ కరపత్రాలు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.పి రమేష్ యాదవ్ సూపర్వైజర్ శ్రీరాములు, లింక్ వర్కర్ స్వప్నన్న, అధ్యాపకులు మరియు స్టూడెంట్స్ పాల్గొన్నారు.

ట్రస్టు ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు సాయం

మేయర్ వసీం చేతుల మీదుగా నిత్యావసర వస్తువులు అందిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

గరీబ్ క దర్డ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్యంగా ఈరోజు పెళ్లిళ్లు 1 పేద కుటుంబం, 2 కుటుంబంలో తండ్రి లేని అమ్మాయిల పెళ్లికి సహాయం చేయడం జరిగింది. వితంతువు మహిళకు సరుకులు మేయర్ వసీం గారి ద్వారా పంపిణీ చేయడం జరిగింది ముఖ్యమైన కార్యక్రమాలొ పాల్గొన్నవారు ట్రస్ట్ ప్రెసిడెంట్ హాజీ జిలాన్ భాష వైస్ ప్రెసిడెంట్ పఠాన్ మసూద్ ఖాన్ కార్పొరేటర్ ఇసాక్ బిర్యానీ సాధిక్ షోపద్ తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ సమస్య పరిష్కరించినందుకు అధికారులకు కృతజ్ఞతలు

కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఏ ఈ.

పుట్టపర్తి రూరల్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మామిల్లకుంట క్రాస్ లో నీ దళిత వాడలో గత 6 సంవత్సరాలుగా విద్యుత్ సమస్య నెలకొనడంతో దానిని ఇటీవల అధికారులు పరిష్కరించడంతో వారికి కాలనీవాసులు ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో విద్యుత్ సమస్యను గతంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ,స్థానికులు, కలసి అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. వారు స్పందించి గురువారం గ్రామానికి చేరుకొని సమస్యను పరిష్కరించారు. విద్యుత్ శా ఖ ఏ ఈ వెంటనే స్పందించి దళిత కాలనీలోకి వచ్చి అక్కడే నివసిస్తున్న ప్రజలతో మాట్లాడుతూ మీకు ఎలాంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకు రావాలని, గ్రామంలో రెండు నెలలులోగా విద్యుత్ నియంత్రికను ఏర్పాటు చేసి శాశ్వతంగా విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. దీంతో కాలనీవాసులు ,కార్మిక సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏవో కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకురాలు కురబ రమాదేవి, స్థానికులు గౌరమ్మ, పోతక్క, భాగ్యమ్మ, లక్ష్మీదేవి, మనీ, తిరుపాలమ్మ ఉన్నారు.

గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు

గర్భిణీ స్త్రీలకు అన్నం వడ్డిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని, ఎన్ఎస్ గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రవినాయక్ ఆధ్వర్యంలో గురువారం 70 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవినాయక్ మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించి అనంతరం వారికి మందులను అందజేసి వారు తీసుకోవలసిన జాగ్రత్తలు సూచనలు సలహాలు తెలియజేశామన్నారు. అనంతరం చెన్నేకొత్తపల్లి, పోలీసుల ఆధ్వర్యంలో ఆసుపత్రికి పరీక్షల కోసం వచ్చిన 70 మంది గర్భిణీ స్త్రీలకు ఆసుపత్రి వైద్య సిబ్బందికి, పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

ఉండవల్లి శ్రీదేవిని కలిసిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు రమణ

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

అనంతపురం జిల్లా కు విచ్చేసిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవిని ఏపీ ఎమ్మార్పీఎస్ రాయల సీమ జిల్లాల అధ్యక్షుడు యు.రమణ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ఆమెకు పుష్పగుచ్చాం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ లో ఎస్సీలకు రుణాలు. సక్రమంగా అమలు చేసి ఎస్సీకార్పొరేషన్ లోఉన్నసమస్యలు పరిష్కరించాలని. ఎస్సీ కార్పొరేషన్, బ డ్జెట్ విడుదల చేయాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ఉండవల్లి శ్రీదేవిని కోరడంజరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న పెద్దన్న. జిల్లా నాయకులు సంజీవులు. నరేంద్ర. ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ చేయాలి

- పంచాయతీ నిధులతో అభివృద్ధి పనులు చేయవద్దండానికి డిప్యూటీ ఎంపీడీవోకు ఏమి హక్కు ఉంది
- అధికారులను నిలదీసిన గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్ రెడ్డి

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిపై అధికారులను ప్రశ్నిస్తున్న సర్పంచ్ బోనగిరి శోభా వరప్రసాద్ రెడ్డి.

అనంత రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ వరలక్ష్మి అధ్యక్షతన ఎంపీ డీవో దివాకర్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంత రూరల్ మండలం కట్ట కింద పల్లి గ్రామ పంచా యతీలో ఉన్న నిధులతో ఎటువంటి అభివృద్ధి పనులు చేయడానికి వీలు లేదని కావున ఏ ఒక్క పనికి తీర్మానం ఇవ్వవద్దని పంచా యతీ కార్యదర్శికి డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు తెలపడానికి ఆయనకు ఏమీ హక్కు ఉందని ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్ రెడ్డి అధికారులను సర్వసభ్య సమావేశంలో నిలదీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మా పంచాయతీలోని నిధులతోపనులుచేయకూడదని చెప్పడానికి ఆయనకు ఏమీ హక్కుఉందని,పంచాయతీలోని నిధులతో గ్రామంలో ఎటువంటి పనులు చేయడానికి అయినా సర్పంచ్ గా నాకు హక్కు ఉందని వీటిని అడ్డుకునే హక్కు డిప్యూటీ ఎంపీడీఓ వెంకట నాయుడుకు ఉందా అని ఆమె సభలో అధికారులను నిలదీశారు. గ్రామంలో ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసమే ప్రజలందరూ నాకు ఓట్లు వేసి నన్ను సర్పంచ్ గా గెలిపించారని మరి మా హక్కులను, గ్రామంలో మేము చేసే అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే హక్కు డిప్యూటీ ఎంపీడీవోకు ఏ విధంగా ఉందని ఆమె అధికారులను ప్రశ్నించారు. అదేవిధంగా గ్రామంలో ఉపాధి హామీ పథకంలోఅనేకఅవకతవకలకు పాల్పడుతూ ఉపాధి పనులకు పోకుండా ఇంటి వద్ద టౌనుకు వెళ్లి వచ్చేవారి పేరులపైన బిల్లులు పెట్టి వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా గ్రామంలో చనిపోయిన వారి పేర్ల ను ఉపాధి పనులకు వస్తున్నారని చెప్పి బిల్లులు చెల్లించడం, ఈ విధంగా చనిపోయిన వారికి, పనులకు పోకున్న వారికి ఏ విధంగా బిల్లులుచెల్లిస్తున్నారని ఆమెఅధికారులను నిలదీయడం తో ఈ విధంగా ఎలా జరిగిందో మేము విచారణ చేస్తామని ఆమెకు అధికారులు తెలియజేశారు.

మూడు శాఖిలపై వాడివేడిగా సర్వసభ్య సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో, సమావేశానికి హాజరైన మండల స్థాయి అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

అనంత రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ వరలక్ష్మి అధ్యక్షతన ఎంపీడీవో దివాకర్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈసమావేశానికి వైస్ ఎంపీపీ చియ్యేడు కృష్ణారెడ్డి,జడ్పీటీసీ చంద్రకుమార్,మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. అజెండాలోని ఒక్కొక్క శాఖ అధికారి ఆ శాఖలో జరిగిన అభివృద్ధి పనులు సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, ఉపాధి హామీ పథకం, పంచాయతీ శాఖ లపై ఎంపీట

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

అనంతపురం ఉమ్మడి జిల్లాలోని (ముస్లిలు, దూదేకుల ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీస్) పట్టణ/గ్రామీణ ప్రాంతాలలో సాంప్రదాయ చేతి వృత్తి కార్మికులకు, హస్తకళ నిపుణులకు స్వర్ణకారులు, కార్పెంటర్లు(వడ్రంగి), శిల్ప కారులు, కొలిమి(బ్లాక్స్మిత్), బుట్టలు చాపలు పరకలు అల్లికవారు(మూట్స్, చెప్పులు కుట్టేవారు, దోబి(చాకలి), కుమ్మరి(కుండలు), దర్జీ(టైలర్), తాపీ కార్మికులు, బార్బర్, రాళ్లు కొట్టువారు, సాంప్రదాయ బొమ్మల, పూలదండలు, తాళాలు తయారీదారులకు నైపుణ్యాభివృద్ధి, శిక్షణ పరికరాల కొనుగోలుకు ఆర్థిక సహా యం అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ యో జన పథకం ద్వారా ఒక లక్ష నుంచి మూడు లక్షల రూపాయల వరకు 5 శాతం వడ్డీతో (తిరిగి చెల్లించే పద్ధతి) బ్యాంకుల ద్వారా రుణ సహాయం అందిం చడం జరుగునని మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ కార్యనిర్వహణాధికారి ఏ.జగన్మోహన్‌రావు కోరారు. కావున లబ్దిదారులు దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

మొదటి రోడ్డు శివాలయం ట్రస్ట్ బోర్డ్ కమిటీ నియామకం

అనంతపురం వైద్యం సెప్టెంబర్ 11 ప్రభాతవానంతపురం నగరంలో ఉన్న మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయం ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీ నియామకం జరిగింది ట్రస్ట్ అధ్యక్షుడిగా అమిలినేని నరేంద్ర చౌదరి, సభ్యులుగా రాజు, బోయ వెంకటరమణమ్మ, దేవరకొండ రత్నమ్మ, వనితా బాయ్,సోంపల్లి చరణ్,ఆదిశేషయ్య, రాధా, అనంత కుమారి, ఎక్స్ అఫీషియో మెంబర్ గా కిశోర్ కుమార్ లను నియమిస్తూ ధార్మిక పరిషత్ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.

యుటిఎఫ్ రణభేరి జయప్రదం చేయండి : యూటీఎఫ్ నేతలు

పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆర్థిక విద్యారంగ సమస్యలపై రణభేరి కార్యక్రమం 2025 సెప్టెంబర్ 15వ తేదీ నుండి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఐదు దశాలుగా పర్యటించి ఉపాధ్యాయులను ఉద్యమానికి సిద్ధం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది సెప్టెంబర్ 25న విజయవాడలో బహిరంగ సభ నిర్వహించి సమస్యల పరిష్కారానికై ప్రభుత్వానికి అల్టిమేటం ఇవ్వడం ద్వారా రణభేరి మోగించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా పలు డిమాండ్స్ 12వ పిఆర్సి కమిషనర్ను వెంటనే నియమించాలి, డిఏలు విడుదల చేయాలి బకాయిలు చెల్లించాలి, సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి, ఉపాధ్యాయులకు బోధ నేతల పనుల నుండి విముక్తి కలిగించాలి, పాఠశాలల్లో ఒత్తిడి లేకుండా పనిచేసే వాతావరణం కల్పించాలి, ఉమ్మడి సర్వీస్ రూల్స్ ద్వారా ప్రమోషన్లు కల్పించాలి, రణభేరి జాతలో భాగంగా అనంతపురం జిల్లాలో రెండవ రోజు అనగా సెప్టెంబర్ 16వ తేదీన గుంతకల్ నుండి ప్రారంభమై వజ్రకరూరు ఉరవకొండ కనేకల్ రాయదుర్గం కళ్యాణదుర్గం అనంతపురం కేంద్రం నందు ముగుస్తుంది కావున పై బైక్ జాతకార్యక్రమానికి ఎక్కువ మంది హాజరై జయప్రదం చేయాలని పిలుపునిస్తూ రాష్ట్ర ఆడిట్ కమిటీ శీజుజు. రమణయ్య, పూర్వ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప, పూర్వజిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కరపత్రాలను విడుదల చేశారు. ఈ కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమంలో మండల నాయకులు అధ్యక్షులు మహమ్మద్ గౌస్, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్,హేన్రి, దేవేంద్రమ్మ, బాబు రావు, మారుతీ, పద్మావతి, తదితరులు హాజరయ్యారు.

సూపర్ సిక్స్ సభ సక్సెస్ ను వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు

అందుకే ఖాలీ కుర్చీలంటూ ప్రచారాలు చేస్తున్నారువైసీపీకి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కౌంటర్సభ సక్సెస్ పై అధ్యక్షుడు పల్లా, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుతో కలసి సంబరాలు

సూపర్ సిక్స్ సందర్భంగా సంబరాలు చేసుకున్న టిడిపి ఎమ్మెల్యేలు

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు సక్సెస్ కావ టాన్ని వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సభ విజయవంతమైన నేపథ్యంలో ఆయన పార్టీ నాయకులతో కలసి కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు, ఎమ్మెల్యే దగ్గు పాటి ప్రసాద్, విశాఖ ఉత్తరం శాసనసభ్యులు విష్ణుకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ సభకు తాము అనుకున్న దానికన్నా ఎక్కువగా జనం వచ్చారన్నారు. ఈ సభను ఇంత విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపు రం జిల్లాలో గడిచిన ఎన్నికల్లో 14 స్థానాలకు 14 స్థానాలు గెలిచామని అప్పుడు ఎన్నికల్లో సత్తా చాటి ఇప్పుడు ఇచ్చిన హామీలు నెరవేర్చి జిల్లాలో తెలుగుదేశం బలం ఎలా ఉందో చూపించామన్నారు. ఈ సభ వేదికగా మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాపై ప్రేమను చాటుకున్నారని.. జిల్లా అభివృద్ధికి ఒక బ్లూప్రింట్ రెడీ చేసామని చెప్పారన్నారు. ఇం దుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా శ్రీసాయినాథుని పల్లకిసేవ

శ్రీషిరిడిసాయిబాబాకు పూజలు నిర్వహించిన దృశ్యం

యల్లనూరు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం బాబాకు పంచామృతాభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయం హుండీల లెక్కింపు

శ్రీషిరిడిసాయిబాబాకు పూజలు నిర్వహించిన దృశ్యం

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయానికి సంబంధించిన శాశ్వత హుండీలను గురువారం లెక్కించారు. దేవాదాయశాఖ అనంతపురం డివిజన్ తనిఖీ అధికారి ఎం.వన్నూరుస్వామి, ఆలయ ఇఒ రామాంజనేయులు పర్యవేక్షణలో హుండీలను లెక్కించారు. గత ఏడాది సెప్టెంబర్ 28 నుండి ఈ నెల 11వతేదీ వరకు భక్తులు స్వామివారికి కానుకల రూపంలో సమర్పించిన హుండీలను లెక్కించగా మొత్తం 8,75,824 రూపాయల ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో దామోదర్‌దాస్, శేషపణి, రంగయ్య, ఆలయ అర్చకులు, శ్రీవారి సేవకులు, బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిగమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మహత్యల వ్యతిరేక దినోత్సవం నిర్వహణ

ప్రశంసా పత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

నిగమా ఫౌండేషన్, మై భారత్ అనంతపురం, ప్రగతి పథం యూత్ అసోసియేషన్, కేహెచ్ మైండ్ కేర్ హాస్పిటల్, ఎస్.వి డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్.వి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ప్రపంచ ఆత్మహత్యల దినోత్సవం పురస్కరించుకొని యువత క్విజ్, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ వైద్య కలశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ఆంజనేయ వరప్రసాద్, మానసిక వైద్య నిపుణులు డా. గరుగు బాలాజీ, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాతి జీవన్ కుమార్, కే.జయ మారుతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆనందబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ.. యువత ఆత్మహత్యలకు దూరంగా ఉండాలి అని పేర్కొన్నారు. ప్రతి చిన్న విషయానికి యువత బంగారం లాంటి జీవితాలను నాశనం చేసుకుంటారు అని పేర్కొన్నారు. అలాగే యువత ప్రేమ విఫలమైంది అనో, పరీక్ష ఫెయిల్ అయ్యాను అని, చిన్న విషయాలకు ఆత్మహత్యలు చేసుకోరాదు అని పేర్కొన్నారు. మానవ జన్మ అనేది ఎన్నో జన్మల పుణ్యం కావున జీవితంలో జరిగే చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలను చేసుకోరాదు అని పేర్కొన్నారు. ఈ సందర్భ ంగా నషా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్‌పై ప్రతిజ్ఞ చేశారు. అలాగే క్విజ్, వక్తృత్వ పోటీలలో గెలుపొ ందిన యువతకు కేంద్ర ప్రభుత్వంచే జారి చేసిన ప్రశంసా పత్రాలను, జ్ఞాపిక అందించారు. అలాగే పాల్గొన్న యువతకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్ నాయక్, కృతిక, గోపి, మల్లీశ్వరి, షర్మిల, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యువతీ యువకులు పాల్గొన్నారు.

మాదిగల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారు : సాకే హరి

మాట్లాడుతున్న సాకే హరి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మాదిగల సంక్షేమ పథకాల పట్ల నిర్లక్ష్యం చేస్తే చూస్తూ ఊరుకోమని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే.హరి పేర్కొన్నారు. గురువారం దామోదరం సంజీవయ్య భవన్‌లో మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి మాదిగల అభివృద్ధి పరిచే విదంగా సమావేశం ఏర్పాటు చేశారు. సాకే హరి మాదిగలకు జరుగుతున్న అన్యాయలను చైర్మన్‌కు వివరిస్తూ ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9626 మంది ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని నేటికీ వాటి సంగతి ఏమిటో తెలియదన్నారు. అలాగే చర్మ శుద్ధి కేంద్రాలు ఏర్పాటుచేసి నిరుద్యోగులను ఆదుకుంటామని శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లతో సరిపెట్టుకున్నారన్నారు. హిందూపురం, శింగనమల ప్రాంతాల్లో చర్మ శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్‌కి సంబంధించిన స్థలాలు ఇతర డిపార్ట్మెంట్ వారు ఉపయోగించుకోవడం సరి కాద న్నారు. ఎస్సీ కార్పొరేషన్ షా పింగ్ కాంప్లెక్స్ ఏళ్ల తరబడి ఒకరి కే కేటాయించడంతో ఇతరులకు అన్యాయం జరుగుతోందని కాల పరిమితి ఏర్పాటు చేయాలనారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం గడుస్తున్న 340 కోట్లు బడ్జెట్ కేటాయించామని చెబుతు న్నారే గాని ఏ ఒక్కరికి ఉపాధి కల్పించలేదని ఆవేదన చెం దారు. ఇప్పటికైనా సంక్షేమ పథకాలు అమలు చేయకపోతే కూటమి ప్రభుత్వా నికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయుకులు రామకృ ష్ణ. రాకెట్ల సూర్య నారాయణ, అదామ్, నరేంద్ర, గోపాల్, బాబు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్‌ల పునరుద్ధరణకు అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు కృషి

- సూపర్ సిక్స్ పథకాలు ప్రజల మన్ననలు పొందాయి - ప్రెస్ మీట్ లో ఆంధ్రప్రదేశ్ మాదిగ సంక్షేమ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ డా.ఉండవల్లి శ్రీదేవి

మాట్లాడుతున్న చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి, పక్కన డైరెక్టర్ బేకరీ గంగాధర్, ఈడి ముకుద

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని పెన్నార్ భవన్‌లో (సిపిఓ కార్యాలయం ఎదురుగా) ఉన్న జిల్లా షెడ్యూల్డు కులముల సేవ సహకార సంఘం కార్యనిర్వాహక సంచాలకుల వారి కార్యాలయంలో గురువారం ఆంధ్రప్రదేశ్ మాదిగ సంక్షేమ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ డా.ఉండవల్లి శ్రీదేవి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయాన్ని తనిఖీ చేసేందుకు ఇక్కడికి రావడం జరిగిందన్నారు. ఇక్కడ కొన్ని షాపింగ్ కాంప్లెక్స్‌లు ఉన్నాయని, అందులో ఎన్ని పని చేస్తున్నాయి. ఎన్ని పని చేయడం లేదు, వాటికి కావాల్సిన పునరుద్ధరణ ఎలా చేయాలి అనేదానిపై షాపులను కూడా తనిఖీ చేస్తామన్నారు. 120 షాపులు ఉండగా, 110 షాపులు కూలిపోయే స్థితిలో, మరో 10 షాపులు శిథిలావస్థ స్థితిలో ఉన్నాయని, వాటికి కావలసిన పునరుద్ధరణ కోసం అవసరమైన నిధులు కూడా మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వం హయాంలో 2019 నుంచి 2024 మధ్యకాలంలో నవరత్నాల పేరుతో సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించారని, ఎస్సీల అభివృద్ధిని మరిచారన్నారు.

ఎస్సీ కార్పొరేషన్‌కు వచ్చిన నిధులన్నీ మూడు ముక్కలాట చేశారని, డైరెక్టర్లు, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదని, అసైన్ భూములను కూడా లాగేసుకొని వారిని రోడ్డు మీద పడేశారని, అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేశారని, దళి తుల జీవన ప్రమాణానికి ఎస్సీ కార్పొరేషన్ రుణాలు లేకుండా చేశా రన్నారు. 2014 నుంచి 20 19 వరకు రాష్ట్ర ముఖ్ యమంత్రి నా రా చంద్రబాబు నాయుడు బడ్జెట్లో 40 వేల కోట్లు మంజూరు చేసి సబ్ ప్లాన్ నిధులు ఇచ్చారని, గత ప్రభు త్వంలో సబ్ ప్లాన్ నిధులు ఇచ్చి దారి మళ్ళించారన్నారు. సీఎం చంద్రబాబు అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల మన్ననలు పొందాయన్నారు. అధి కారంలోకి వచ్చిన 15 నెలల కాలం లోనే రాష్ట్రానికి పదిన్నర లక్షల కోట్ల విలువైన పరిశ్రమల పెట్టుబ డులు వచ్చాయని, డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేశామని, పోలీస్ శాఖలో ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందని, ఎంత మంది బిడ్డలు ఉంటే అంతమంది చదవాలనే ఉద్దేశంతో తల్లికి వంద నం చేసామని, దీపం 2 పథకం ద్వారా మూడు సిలిండర్లు అందిం చామని, అన్నదాత సుఖీ భవ కింద రైతులకు 20వేల రూపా యలు అందిస్తున్నామని, మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశామన్నారు. సూపర్ 6 సూపర్ హిట్ అయిందని, ఎన్డీఏ ప్రభుత్వం పరిపాలన అభివృద్ధి, సంక్షే మంతో డబుల్ సర్కార్ లాగా పనిచేస్తుందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు ఉన్నతి పథకం కింద ఐదు లక్షల రూపాయల లబ్ధి చేకూరుస్తు న్నామన్నారు. ఎస్సీ యువత లబ్ధి పొందేందుకు సమస్యలను కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్పొరేషన్ చైర్మన్గా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మన సమస్యలను వార్త రిపోర్టర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకువెళ్ళగా అందుకు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కు ముద, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల పై అవగాహన సదస్సు

బాల వివాహం పై అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్న రెడ్ సంస్థ

విద్యార్థినీలకు అవగాహన కనిపిస్తున్న సిడిపిఓ వెంకట లక్ష్మమ్మ.

నల్లచెరువు సెప్టెంబర్:11 ప్రభాతవార్త.

మండల కేంద్రంలోని గురువారం ఐసిడిస్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ కార్యాలయం సిడిపిఓ వెంకట లక్ష్మమ్మ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిర్మూలనలైంగిక వేధింపు ల నుండి రక్షణ" చట్టాలపై అంగన్వాడి కార్యకర్తలకు సమావేశం ఏర్పాటు చేశారు

అనంతరం నల్ల చెరువు కస్తూరిబా గాంధీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం. నిర్వహించి మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నది ప్రమీల సూచనల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది డీసీపిఓ మహేశ్ ప్రొటెక్షన అధికారి స్వచ్ఛంద సంస్థ సమత. శారద నల్లచెరువు కస్తూరిబా పాఠశాల విద్యార్థినిలకు బాల్య వివాహ చట్టం మరియు లైంగిక వేధింపుల నుండి పిల్లలకు రక్షణ కల్పించు చట్టంపై అక్రమ రవాణా వంటి వాటిపై అవగాహన కల్పించారు పాఠశాల యాజమాన్యం, శిశు సంక్షేమ శాఖ, మహిళా సంరక్షణ కార్యదర్శి ఆధ్వర్యంలో పాఠశాల నందు సఖీ గ్రూపులను 20050 మంది విద్యార్థినిలకు ఏర్పాటు చేయడం వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించారు బాల్య వివాహ నిర్మూలన బాలల హక్కుల పరిరక్షణ పై స్కూల్ విద్యార్థినిల చేత ప్రతిజ్ఞను చేయించారు కార్యక్రమంలో , బాలల సంరక్షణ విభాగం సిబ్బంది నాగలక్ష్మి, ప్రసన్నలక్ష్మి, జయమ్మ మరియు పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎస్ ఎం అప్రోన్ మహిళా పోలీస్ నాగమణి, హెల్త్ సెక్రటరీ సరస్వతి, స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలి - ఏపిటిఎఫ్

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఏపిటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని ఏపిటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల అవలంబించిన అప్రజాస్వామిక విధానాలను ఎన్నికల్లో ఎండగట్టి, కొన్ని హామీలు గుమ్మరించి అధికారంలోనికి వచ్చిన తరువాత వాటిని విస్మరించడం అన్ని ప్రభుత్వాలకు అలవాటుగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయనందున ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ గురువారం నుండి 17వతేదీ వరకు వారం రోజులపాటు నిరసన దినములుగా ప్రకటించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా గురువారం తాడిపత్రి పట్టణంలోని పలు పురపాలక పాఠశాలల్లో ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరవధిక నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పెండింగ్‌లో వున్న నాలుగు డిఏలను వెంటనే విడుదల చేయాలని సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. 12వ పిఆర్‌సి కమీషన్‌ను నియమించి వెంటనే ఐఆర్‌ను ప్రకటించాలని, అన్ని రకాల బకాయిలను చెల్లించాలని ఇహెచ్ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచాలని, యాప్‌లు అసెస్మెంట్ బుక్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని లేని యెడల పెద్దఎత్తున ఉద్యమిస్తామని వారు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎన్.రఘురామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు జయచంద్ర, సుధాకర్‌రావు, రంగనాథ, లీలావతి, మల్లికార్జున, ఉపేంద్ర, జనార్దన్‌రెడ్డి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై వారం రోజులు నిరసన - ఏపిటిఎఫ్

నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

యాడికి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఏమాత్రం పట్టించుకోలేదని ఏపిటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నుండి వారం రోజుల పాటు ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ పెండింగ్‌లో వున్న నాలుగు డిఏలను తక్షణం విడుదల చేయాలని, కనీసం రెండు డిఏ లైన దసరా కానుకగా ప్రకటించాలని, సిపిఎస్‌ను రద్దుచేసి జీఓ 57ను తక్షణమే అమలు చేయాలని, ఐదు సంవత్సరాలకు ఒకసారి ఇవ్వవలసిన (పిఆర్‌సి) వేతన సవరణ 8 సంవత్సరాలు అయినప్పటికీ ఇంతవరకు దాని ఊసే లేదని, వెంటనే 12వ వేతన సవరణ కమీషన్ నియమించి 20 శాతం తాత్కాలిక భృతి ప్రకటించాలని, గత వేతన బకాయిలు, రిటైర్ అయినవి ఉద్యోగులకు రావాలసిన ఆర్థిక బకాయిలు, ఏపిజిఎల్ఐ ప్రావిడెంట్ ఫండ్ మొత్తాల చెల్లింపులు వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం ఆరోగ్య మస్తు పథకం ద్వారా రాష్ట్రంలో అందరికీ 25 లక్షల వరకు ఆరోగ్య సేవలు అందించడానికి ప్రభుత్వం సిద్ధపడిందని ప్రభుత్వ ఉద్యోగులకు కూడా 25 లక్షల వరకు పరిమితి పెంచాలని, యాప్‌లను, అశాస్త్రీయమైన అసెస్మెంట్ బుక్లెట్ విధానాల వలన బోధన సమయం తగ్గిపోతున్నందున వీటిని రద్దుచేసి యాప్‌లను తగ్గించి బోధనకే పరిమితం చేయాలని, ప్రభుత్వం ఆయా సమస్యలపై స్పందించి పరిష్కారం వైపు ఆలోచించాలని రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్‌యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో నబిరసూల్, వారిస్, రాజశేఖర్‌నాయుడు, రవికుమార్, శ్రీదేవి, మంజుల, వాణి, రాజు, సాంబశివారెడ్డి, స్వర్ణ, గంగ, వేణుగోపాల్, రామకృష్ణారెడ్డి, శాస్త్రి, ఫరీద్, చలపతి, నాగరాజు, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

.పేదల సంక్షేమమే జైభీమ్ రావ్ భారత్ పార్టీ ధ్యేయం - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికిన జిల్లా ప్రధాన కార్యదర్శి రామప్ప నాయక్

జైభీమ్ రావ్ భారత్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ప్రధాన కార్యదర్శి రామప్పనాయక్

అనంతపురం సెప్టెంబరు 11 ప్రభాతవార్త

.పేద, అట్టడుగువర్గాల సంక్షేమం కోసం జైభీమ్ భారత్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామప్ప నాయక్ పేర్కొన్నారు. గురువారం నగరంలో ఆపార్టీలో మహిళలు అధిక సంఖ్యలో పార్టీలో చేరిన సందర్భంగా ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా పేద,బడుగు బలహీన వార్గాలకు చెందిన బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడే పార్టీ అన్నారు. ప్రధానంగా మహిళలు, యువత, అణగారిన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా స్తాపించబడిందని ఆయన తెలిపారు. భవిష్యత్‌లో జైభీమ్ రావ్ భారత్ పార్టీ అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తామని, యువత, మహిళల సంక్షేమం కోసం ప్రాధాన్యత కల్పిస్తామని, జిల్లా వ్యాప్తంగా పార్టీని విస్తృతం చేసి సామాన్య, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతర పోరాటాలు కొనసాగించి న్యాయం చేయడమే లక్ష్ యమని ఆయన పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బివి వెంకటరాముడు పుట్టినరోజు వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులుకృతజ్ఞతలు తెలిపిన బివి వెంకటరాముడు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులుకృతజ్ఞతల

బెదిరింపులు, తరలింపులు వైసీపీ నాయకులకు తెలిసిన విద్య

- మాపై నమ్మకం, విశ్వాసం, కృతజ్ఞతతో జనం తరలివచ్చారు - సూపర్ సిక్స్ సభ సక్సెస్ పై ఎమ్మెల్యే పరిటాల సునీత - వైసీపీ నాయకుల ప్రచారంపై మండిపడ్డ ఎమ్మెల్యే సునీత - ప్రకాష్ రెడ్డి నీకు చంద్రబాబు గురించి మాట్లాడే స్థాయి లేదు - జిల్లాపై వరాలు కురిపించినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

రాప్తాడు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ప్రజల్ని బెదిరించడం.. భయపెట్టి సభలకు తరలించుకోవడం వైసీపీ నాయకులకు తెలిసిన విద్య అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె టీడీపీ నాయకులతో కలిసి సూపర్ సిక్స్ సభ విజయవంతం గురించి మీడియాతో మాట్లాడారు. రాప్తాడు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ఈ సభకు తరలి రావడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వారం రోజుల పాటు శ్రమించి.. ఈ సభను విజయవంతం చేశారన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి జనం తరలిరావడంతో మా పార్టీలో కూడా ఒక ఆనందం కనిపిస్తోందన్నారు. సభలో పరిటాల శ్రీరామ్ చొరవతో లక్షన్నర మందికి బిస్కెట్లు, పండ్లు, వాటర్ బాటిల్ అందజేయడాన్ని ఆమె అభినందించారు. సుమారు 3లక్షల మందికి పైగా జనం సభకు వచ్చి తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు మద్దతు పలికారన్నారు. ఇది సూపర్ సిక్స్ పై కనిపించిన ఆనందం మాత్రమే కాదని.. తమ ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు తమ మద్దతు తెలియజేయడమన్నారు. సభ ఇంత సక్సెస్ అయితే గ్రామాల్లో బెదిరించి సభలకు తరలించారని వైసీపీ నాయకులు గ్లోబల్స్ ప్రచారం చేస్తున్నారన్నారు. గతంలో మీ సిద్ధం సభలకు జనాన్ని ఏ విధంగా తరలించారో ప్రజలందరికీ తెలుసున్నారు. ఎన్నికల కోసం జనాన్ని ఇబ్బంది పెట్టి, పథకాలు రావని బెదిరించి ఆ రోజు సభలు చేసుకున్నారన్నారు. ఈ రోజు ఎన్నికలు లేవు అయినా తాము బాధ్యతగా ఇచ్చిన హామీలను నెరవేర్చామని చెప్పేందుకే ఈ సభ నిర్వహించామన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు అందుకుంటున్న జనం తాము స్వచ్ఛంధంగా సభకు వస్తామని చెప్పారన్నారు. ముఖ్యంగా మహిళలు భారీ స్థాయిలో ఈ సభకు వచ్చి తమ సంతోషాన్ని పంచుకున్నారన్నారు. సభ జరుగుతున్న ంత సేపు మహిళల్లో చెప్పలేని ఉత్సాహం కనిపించిం ంన్నారు. ఇదే వేదిక మీద ఆటో డ్రైవర్లకు 15వేల ఆర్థిక సాయం ప్రకటించడంపై కూడా ఆమె హర్షం వ్యక్తం చేశారు. తోపు ప్రకాష్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు జిల్లాకు ఎందుకొస్తున్నారని అడిగారని.. ఆయన బుధవారం నాటి సభలో జిల్లా పై వరాల జల్లు కురిపించా రన్నారు. అత్యంత కీలకమైన పేరూరు, బీటీపీ ప్రాజెక్టులను ఈ ఏడాదిలోనే చేపడుతామని చెప్పిన విషయాన్ని ప్రస్తావిం చారు. ఇది జిల్లా రైతులకు చాలా సంతోషం కలిగించే అంశం అన్నారు. జిల్లా అభి వృద్ధి కోసం బ్లూ ప్రింట్ రెడీ చేసామని చెప్పడంతో పాటు రాయలసీమలో నీటి సమస్య తీర్చే విధంగా ప్రాజెక్టులన్నీ చేపడుతున్నామన్నారు. మా పై విమర్శలు చేసే ముందు అసలు మీ పార్టీ ఉణికి ఎక్కడ ఉందో ఒకసారి చూసుకోవాలన్నారు. మరోసారి చంద్రబాబు గురించి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పవన్ కళ్యాణ్ అచ్చం నాయుడులను బావిలో దూకమంటూ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందిం చారు. బావిలో దూకాల్సింది వారు కాదని నువ్వు దూకితే రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే సునీత అన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఏ పరిటాల సునీత

అనంత సభకు ఉప్పెనలా తరలివచ్చిన ప్రజానీకానికి ధన్యవాదాలు : ఎమ్మెల్యే అమిలినేని

సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభను జయప్రదం చేసిన కూటమి నాయకులు, కార్యకర్తలకు అభినందనలు. నేపాల్ లో ఉన్న తెలుగు ప్రజలను విడుదల చేయించిన నారా లోకేష్

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి ఉప్పెనలా తరలివచ్చిన కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలకు కృషిచేసిన నాయకులకు కార్యకర్తలకు కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు అభినందనలు తెలిపారు. గురువారం ప్రజా వేదికలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తొలిసారిగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తొలి బహిరంగ సభ సూపర్ సిక్స్.. సూపర్ హిట్ విజయోత్సవ సభ రాష్ట్ర నాయకుల అందరి ప్రశంసలు అందుకున్నదని, ప్రతిపక్షానికి వెన్నులో వణుకు పుట్టించిందని అన్నారు. ఇంతటి విజయానికి కూటమి నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషి చేశారని అన్నారు. కళ్యాణదుర్గం ప్రాంత జీవనాడి బీటీపీ కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించేందుకు నిర్దేశించిన హంద్రీనీవా ప్రాజెక్ట్ లో ప్యాకేజి ఏ, బీ ద్వారా మన నియోజకవర్గానికి నీళ్లు తీసుకువచ్చేందుకు ఈ ఏడాదిలోనే ఫోకస్ చేస్తామని హామీ హామీ ఇవ్వడం అదృష్టమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పంచాయతీ రహదారులు 2వేల కిలోమీటర్లకు పైగా అవసరముందని చెప్పగానే స్పందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.. అలాగే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నేపాల్ లో నెలకొన్న అనిశ్చిత్వి కారణంగా ఇబ్బంది పడుతున్న తెలుగు వారిని తిరిగి తీసుకువచ్చేందుకు విజయవాడలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకుని, తెలుగు ప్రజలను స్వదేశానికి తీసుకువచ్చేలా సఫ లీకృతం కావడం ఎంతో గర్వకా రణమన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకు లు మోరేపల్లి మల్లికా ర్జున, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై పి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి, మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు, పట్టణ కన్వీనర్ శర్మాస్ వలి తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

అలరించిన నృత్య,నాటిక ప్రదర్శన

పుట్టపర్తి రూరల్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :

ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంత నిలయంలో బాలవికాస్ విద్యార్థులు సాయి యువత నిర్వహించిన నృత్య నాటక ప్రదర్శన భక్తులను అలరించింది. పార్వతిపురం, మన్యం జిల్లాకు చెందిన సత్యసాయి భక్తులు రెండు రోజులపర్తి యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం సాయి యువత సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించి వేద పఠనం చేశారు. సాయంత్రం బాలవికాస్ చిన్నారులు, పార్వతీపురం సాయి యువకులు అద్భుతమైన నృత్యంతో కూడిన నాటికను ప్రదర్శించారు. ఈ నాటికలో వినాయకుడు పూజ్యుడు ఎలా అయ్యాడో అన్న సన్నివేశం ఎంతగానో చూపరులను ఆకట్టుకుంది. బాలవికాస్ విద్యార్థులు సాంస్కృతిక వృత్యాన్ని ప్రదర్శించారు. అనంతరం పార్వతీపురం మన్యం జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు ప్రసంగిస్తూ సేవా సంస్థల ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలవికాస్ విద్యార్థులకు ట్రస్టు వర్గాలు నూతన వస్త్రాలను బహూ కరించారు. అనంతరం మంగళహారతితో పార్వతీపురం మన్యం జిల్లా భక్తుల పతియాత్ర ముగిసింది. ఈ కార్యక్రమంలో 2000 మంది పైగా మన్యం జిల్లా సాయి భక్తులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న బాల్వికాస్ విద్యార్థులు.

వస్త్రాలను బహుకరిస్తున్న ట్రస్టు సభ్యులు

నేపాల్ అల్లర్లలో చిక్కుకున్న తెలుగువారిని రక్షించే బాధ్యతను లోకేష్ బాబు తన భుజస్కందాలపై వేసుకున్నారు - ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

అనంతపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో

నేపాల్ అల్లర్లలో చిక్కుకున్న తెలుగువారిని రక్షించి, క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యతను మంత్రి లోకేష్ బాబు తన భుజస్కందాలపై వేసుకున్నారని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఓ ప్రకటనలో వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనంతపురం నగరంలో ఏర్పాటుచేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ సమావేశాన్ని కూడా బాధితుల రక్షణ కోసం ఆయన రద్దు చేసుకున్నారని వివరించారు. నేపాల్ బాధిత కుటుంబాలను ఆదుకోవడమే ప్రధాన లక్ష్యంగా భావించి విజయవాడలోని రియల్ టైం గవర్నెన్స్ వార్ రూమును కమాండ్ కంట్రోల్ రూమ్‌గా మార్చివేశారన్నారు. ఆన్లైన్ ఫోన్ ద్వారా బాధితులను పరామర్శిస్తూ, సహాయక చర్యలను వేగవంతం చేశారన్నారు.

ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి బాధితులు ఏ ఏ ప్రాంతాల్లో ఉన్నారో మ్యాపింగ్ చేయించి వారికి అవసరమైన వసతి, ఆహారం, నీరు ఏర్పాటు చేయించారన్నారు. ఆపదలో ఉన్న వారి పట్ల మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వా నికి ఉన్న బాధ్యతలను లోకేష్ బాబు చక్కగా చాటి చెప్పారన్నారు. కేంద్రం అండ, సమన్వయంతో నేపాల్లో తెలుగు బాధితులను రాష్ట్రానికి తిరిగి చేర్చడానికి పక్క వ్యూహంతో ముందుకు కదిలారన్నారు. ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేయించి 215 మందిని సురక్షితంగా రాష్ట్రాన్ని చేర్చడానికి కీలక పాత్ర పోషించాలన్నారు. తెలుగు వారు ప్రపంచంలో ఎక్కడ ఎలాంటి ఆపదలో ఉన్న రక్షించి, సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొచ్చే బాధ్యతను తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని నారా లోకేష్ ఈ సంఘటనలతో మరోసారి రుజువు చేశార న్నారు. 2025 జూన్లో కాంబోడియాలో ఉద్యోగుల ఆఫర్లతో మోసపోయిన మీసాల ఆదిబాబాబును లోకేష్ బాబు రక్షించటానికి ఇదే విధంగా కృషి చేశానని గుర్తు చేశారు. గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడం లోనూ, గల్ఫ్ దేశాల్లో ఆపదలో పడ్డ తెలుగు వాళ్ళని రాష్ట్రానికి రప్పించడంలోనూ చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారన్నారు. ప్రస్తుతం నేపాల్ లో ఉన్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువస్తుండటం ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యత, మానవతాదృక్పథాన్ని స్పష్టం చేస్తోందన్నారు. అయితే వైకాపా అధినేత జగన్ రెడ్డి నుండి సానుకూల స్పందన కానీ, మానవత దృక్పథం కానీ కనిపించకపోవడం శోచనీయమన్నారు.

ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

గాలి కుంట వ్యాధిని టీకాల ద్వారా అరికడదాం : జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) సెప్టెంబర్,11 ప్రభాతవార్త:

పాడి పశువులకు గాలి కుంట వ్యాధి సోకకుండా,గాలి కుంట వ్యాధి బారిన పడకుండా టీకాల ద్వారా నిర్మూలించేందుకు చూడాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు.గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం పోస్టర్ను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షా కాలం కావడంతో పాడి పశువులు పలు రకాల వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందని ఇందులో ప్రధానంగా గాలి కుంట వ్యాధి ఒకటని అన్నారు. గాలి కుంట వ్యాధి బారిన పడకుండా ముందస్తు టీకాలు వేసుకోవడమే ఉత్తమమైన మార్గమన్నారు. ఈ వ్యాధి అవగాహన సంబం ధించి గోడపత్రాలను విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈనెల 15వ తేదీ నుండి వచ్చేనెల 15వ తేదీ వరకు ఈ గాలికుంట వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శుభదాస్, పశు వైద్యులు శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు.

గాలి కుంట వ్యాధి నివారణపై అవగాహన గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

చెరువులన్నింటిని నీటితో నింపండి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి(కల్చరల్), సెప్టెంబరు,11, ప్రభాతవార్త

జిల్లాలో ఉన్న అన్ని చెరువులను నీటితో నింపేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో ఉన్న చెరువులపై ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిఎస్ చేతన్ మాట్లాడుతూ చిన్న నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్షిస్తూ జిల్లాలో 15 చెరువులు పూర్తి నీటి సామర్థంతో ఉన్నాయని అన్నారు.75 సామర్థంతో 17 చెరువులు ఉన్నాయని, 50 శాతం సామర్థంతో 55 చెరువులు ఉన్నాయని అన్నారు. జిల్లాలో 284 చెరువుల్లో ఒక మోస్తారుగా నీరు ఉందని అన్నారు. జిల్లాలో 371 చెరువుల్లో నీరు ఉందని తెలిపారు. జిల్లాలో 1186 చెరువుల్లోని 815 చెరువుల్లో నీరు లేవని అన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి నుండి నీరును మరిన్ని చెరువులకు నింపడానికి హంద్రీనీవా సుజల స్రవంతి అధికారులను ఆదేశించారు. భూగర్భ జల వనరుల శాఖ పై కూడా సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమం లో చిన్న నీటిపారుదల శాఖ ఎస్ ఈ విశ్వనాథరెడ్డి, ఈ ఈలు గురుమూర్తి, సురేందర్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి విజయేంద్ర ప్రసాద్, గ్రౌండ్ వాటర్ డిడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమాండ్ కంట్రోల్ బోర్డు రూమ్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

పుట్టపర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

త్వరలో జరగనున్న బాబా శతజయంతి ఉత్సవాలు దృష్టిలో ఉంచుకొని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ తో పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు, బోర్డు రూమ్ , వీడియో కాన్ఫరెన్స్ హాల్ విభాగాన్ని జిల్లా ఎస్పీ వి. రత్న ప్రారంభించారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాట్లాడు తూ, రాష్ట్ర డిజిపి, డీఐజీల సహకారంతో పాటు ప్రభుత్వ అనుమతితో, ట్రంప్ షాలే పరిశ్రమ భాగ్యస్వామ్యంతో కమాండ్ కంట్రోల్ రూమ్, బోర్డు రూమును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో నేరాల నియంత్రణకు, నేరస్తులను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఎంతో కీలకంగా వ్యవహరించను న్నాయన్నారు. కార్యాలయంలో మీడియా సెంటర్ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 2,700 కెమెరాలు ఏర్పాటుచేసి కదిరి ,హిందూపురం , మడకశిర ప్రాంతాల్లో సబ్ కంట్రోల్ రూమ్లు ప్రారంభించి వాడుకలోకి తీసుకొచ్చా మన్నారు. వీటితో జిల్లాలో బందోబస్తు ఏర్పాట్లు, నేరస్తుల కదలికలపై డ్రోన్ ,సీసీ కెమెరాలతో దృష్టి పెట్టడం జరిగిందన్నారు. అంతేగాక జిల్లా హెడ్ క్వార్టర్ లో 345 మ్యాట్రిక్స్ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే పెనుగొండ, ధర్మవరం, పుట్టపర్తిలో కూడా సబ్ కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్పీ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా జిల్లాలోని నేరస్తుల కదలికలను పోలీసులు పర్యవేక్షిస్తుంటారని ఎస్పీ తెలిపారు. అనంతరం ఎస్పీ గారు కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన డయల్ 100, 112 డెస్క్ ను పరిశీలించారు. అత్యవసరమైన కాల్స్ వచ్చిన వెంటనే వాటికి ఏ విధమైన పరిష్కారం చూపుతున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మహిళల హెల్ప్ లైన్ అత్యవసర కాల్ మానిటరింగ్ వంటి వాటిని నిరంతరం ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ లో 24/7 సిబ్బంది పర్యవేక్షిస్తారని, త్వరలో జరగనున్న సత్యసాయి బాబా ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసి మరింత చురుగ్గా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, మహిళా పిఎస్ స్టేషన్ డిఎస్పి ఆదినారాయణ, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ ఐలు వలి, మహేష్, డి సి ఆర్ బి సీఐ శ్రీనివాసులు సోషల్ మీడియా సీఐ మోహన్, సిసి చిరంజీవి, సోషల్ మీడియా ఎస్ఐ ముని ప్రతాప్, ఐటీ కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి , ఏ ఆర్ ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సపర్‌సిక్స్-సూపర్ హిట్ సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన సూపర్‌సిక్స్-సూపర్‌హిట్ విజయోత్సవ సభ సూపర్ సక్సెస్ అయిన సందర్భంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లాశ్రీనివాసరావు ఆధ్వర్యంలోనగరంలోని మాసినేని కన్వెన్షన్ హాల్‌లో ఆపార్టీ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి జిల్లాల ఎంపిలు, ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ విజయోత్సవ సభనున జయప్రదం అయ్యేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు, జిల్లా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా పాత్రికేయులు, కూటమి నాయకులు ముఖ్యంగా ఉమ్మడి జిల్లా ప్రజలుయువత మహిళలు తదితరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టంగా బందోబస్తు అమలు చేసిన పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా ఎమ్మెల్యేలు దోపిడి చేయడానికి బ్లూ ప్రింట్ వేసుకున్నారు

(మొదటి పేజీ తరువాయి) పింఛన్లు ఇచ్చారు. కూటమి అధికారంలోకి వచ్చాక 15 నెలల్లో 4 లక్షల పింఛన్లకు కోత పెట్టారు. సభలో చంద్రబాబు నిస్సిగ్గుగా.. నిర్భయంగా అపద్ధాలు చెప్పారు. 47 ఏళ్ల రాజకీయ జీవితంలో చంద్రబాబువి అన్ని అపద్ధాలే.వైఎస్ జగన్‌ది దృతరాష్ట్ర కౌగిలి కాదు..! చంద్రబాబుదే దృతరాష్ట్ర కౌగిలి. ఆయన దృతరాష్ట్ర కౌగిలిలో ఎన్టీఆర్ ఎలా బలి అయ్యారో అందరికీ తెలుసు. పిల్లనిచ్చి రాజకీయ బిక్ష పెట్టి ఆయనే బలైపోయారు. ఎన్టీఆర్ మాత్రమే కాదు రాష్ట్ర ప్రజలు కూడా చంద్రబాబు దృతరాష్ట్ర కౌగిలిలో బలయ్యారు అయ్యారని ఆయన ఆరోపించారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న సమయంలో చంద్రబాబు ఒక్క ప్రాజెక్ట్ రూపొందించి పూర్తి చేసింది ఉందా? వ్యవసాయమే దండగ అని చెప్పిన వ్యక్తి చంద్రబాబు ఇప్పుడే తొలిసారి ముఖ్యమంత్రి అయినట్లు రాయలసీమను రతనాల సీమ చేస్తానంటూ సీఎం చంద్రబాబు అంటున్నారు అని ఆయన వ్యంగంగా విమర్శించారు.ప్రశ్నిం చడానికే పార్టీ పెట్టానని చెప్పిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏనాడూ ప్రశ్నించడం లేదు. నిన్న అనంతపురం సభలో అంతా ముఖ్యమంత్రి మాట్లాడతారు అని చెప్పారు. ఆ మాత్రం దానికి స్పెషల్ ఫ్లైట్ వేసుకుని అనంతపురం రావాలా? ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఏమయిపోతోందో తెలుసా? సూపర్ సిక్స్‌లో ఏవి అమలు చేశామో.. ఏవి అమలు చేయలేదో పవన్ కళ్యాన్ ఎందుకు చెప్పలేదు? చంద్రబాబుకు రాజకీయంగా లొంగిపోవడంతోనే పవన్‌కళ్యాణ్ మాట్లాడడం లేదా? అని అనంత వెంకట్రామిరెడ్డి ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కూడా అనంతపురం సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను పొగడ డానికే పరిమితం అయ్యారు అని,గతంలో బీజేపీ ప్రకటించిన రాయలసీమ డిక్లరేషన్ గురించి ఎందుకు మాట్లాడలేదు? రాయలసీమ డిక్లరేషన్‌లో రాయలసీమలో రెండో రాజధాని ఏర్పాటు చేయాలని, అసెంబ్లీ భవనం నిర్మించి సమావేశాలు నిర్వహించాలని ఉంది. రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలని చెప్పారు. గతంలో వీటి గురించి వాడవాడలా బిజెపి ప్రచారం చేసిన బిజెపి నేతలు ఇప్పుడు ఎందుకు మాట్లాడలేదు? ఆయన నిలదీశారు. చంద్రబాబు రాజకీయ జీవితంతా మోసాలు, అపద్ధాలతో గడిపారు....సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చారని, ఇప్పుడు సూపర్ సిక్స్ కాదు కదా.. సింగల్ రన్ కూడా కొట్టలేదు అని, నమ్మించి మోసం చేయడంలో చంద్రబాబు ఎప్పుడూ సూపర్ హిట్టే.. అని ఆయన ఆరోపించారు.!పింఛన్ మొతాన్ని పెంచామని ఒక పక్క చెబుతూనే 15 నెలల్లో 4 లక్షల మందికి పైగా పింఛన్లను తొలగించడంలో చంద్రబాబు సూపర్ హిట్ . ప్రతి ఊర్లో బెల్ట్ షాపులు పెట్టడంలో చంద్రబాబు సూపర్‌హిట్.ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టడంలో సూపర్ హిట్.. సోషల్ మీడియాపై ఉక్కుపాదం మోపడంలో సూపర్ హిట్. 15 నెలలు గడచినా ఒక్క కొత్త పింఛన్ ఇవ్వకపోవడంలో సూపర్‌హిట్. ఎన్నికలకు ముందు పేదలకు రెండు సెంట్ల స్థలం ఇస్తామని చెప్పి 15 నెలలు గడచినా ఒక్కరికీ ఒక్క సెంటు భూమి ఇవ్వకపోవడంలో చంద్రబాబు సూపర్ హిట్. అధికారంలోకి రాగానే వాలంటీర్ల వేతనం 5 వేల నుంచి రూ.10 వేలు ఇస్తామని చెప్పి చివరకు వాలంటీర్ల వ్యవస్థను తీసేయడంలో చంద్రబాబు సూపర్ హిట్ సంపద సృష్టిస్తా.. ఆదాయం పెంచుతా అంటూ 15 నెలల్లో రూ.2 లక్షల కోట్లు అప్పులు చేయడంలో సూపర్ హిట్. ఎన్నికల సమయంలో కరెంట్ చార్జీలు పెంచనని చెప్పి.. ఇప్పుడు విద్యుత్ చార్జీలు బాదడంలో సూపర్ హిట్ .రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర కల్పించకపోవడంలో చంద్రబాబు సూపర్‌హిట్ మీ వెర్రివేషాలతో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేయడంలో సూపర్ హిట్ అని ఆయన విమర్శించారు. నిజంగా మీకు(చంద్రబాబు) ధైర్యం ఉంటే మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్నాం..మీకు సమ్మతమేనా అని నిన్న సభలో ఎందుకు చప్పట్లు కొట్టించుకోలేదు? మీకు సోదరి, మీ శ్రీమతికి వదిన, ఎన్టీఆర్‌కు కోడలు, జూనియర్ ఎన్టీఆర్ తల్లిని మీ అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కించపరిస్తే ఒక్క మాట మాట్లాడవా ? అని వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి నిడదీశారు.కుట్రలు, కుతంత్రాలు, అసత్యాలతో మూడు సార్లు సీఎంగా గడిపారు. ఇప్పుడూ అదే పరిస్థితి ఉంది. వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తున్న సోషల్ మీడియాను మీరు అడ్డుకోలేరు. ఇది ప్రజాస్వామ్యం. ఇక మీకు మిగిలిన మూడేళ్ల పాలన సక్రమంగా చేయండి. ఇచ్చిన హామీలు అమలు చేయండి. రెడ్‌బుక్ అనే మీ వెర్రివేషాలు మానుకుని అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయండి. లేదంటే ప్రజలు బుద్ధి చెబుతారు. సోషల్ మీడియాను నిరోధించి సోషల్ మీడియా కార్యకర్తలపై ఉక్కుపాదం మోపితే నేపాల్ దేశంలో ఇప్పుడు ఎలాంటి పరిస్థితి వచ్చిందో తెలియదా? ఇక్కడ కూడా సోషల్ మీడియాపై అనవసరంగా చర్యలు తీసుకుంటే ప్రజల తిరుగుబాటు తప్పదు అని ఆయన కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ ప్రభుత్వం ఉద్యోగస్తులను మోసం చేసింది. ఒక్క డీఏ ఇవ్వలేదు. ఐఆర్ ప్రకటించలేదు , పి ఆర్ సి ఇవ్వలేదని ఆయన విమర్శించారు. పోలవరంను ఏటీఎంగా మార్చుకున్నారని ప్రధాని మోదీ గతంలో టిడిపి అధినేత చంద్రబాబు ను ఉద్దేశించి అనలేదా? ఆరోజు పోలవరం ఏటీఎం గా మార్చుకుంటే ఈ రోజు అమరావతి నిర్మాణాలను ఫోన్‌పే, గూగూల్ పేలా వాడుకుంటున్నారు అని ఆరోపించారు. మంచి చేసిన జగన్‌ను చెడ్డగా చూపించడమే చంద్రబాబు పనిగా పెట్టుకున్నారు. శాసనమండలిలో మా ఎమ్మెల్సీలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి. అసె